ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 29.11.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలోని యువత కలలకు డ్రగ్స్ వ్యసనం పెద్ద సవాలుగా మారిందని, నషా ముక్త్ యువ అభియాన్ ద్వారా దేశ వ్యాప్తంగా మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన పెరుగుతోందని మన్ కీ బాత్ 140వ సంచికలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంతోషం వ్యక్తం చేశారు.

2. నేటి ఆధునిక యుద్ధతంత్రం కేవలం భూమి, జలం, ఆకాశాలకే పరిమితం కాకుండా సైబర్ స్పేస్, అంతరిక్షం, కృత్రిమ మేధ రంగాలకు విస్తరిస్తోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

3. ఆరోగ్యకరమైన, దృఢమైన భారత్ లక్ష్యాన్ని సాధించడంలో పౌరులు, యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ చెప్పారు.

4. న్యూజిలాండ్, భారత్ జట్ల మధ్య రెండో టెస్టు మూడో రోజు ఆట ముగిసింది. కివీస్ 243 పరుగుల ఆధిక్యం సాధించింది.

MKB-29.11.2026

ఎంకెబి నషాముక్త్ భారత్

దేశంలోని యువత కలలకు డ్రగ్స్ వ్యసనం పెద్ద సవాలుగా మారిందని, ఈ పరిస్థితుల్లో నషా ముక్త్ యువ అభియాన్ ద్వారా దేశ వ్యాప్తంగా మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన పెరుగుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంతోషం వ్యక్తం చేశారు. ఈరోజు ఆకాశవాణిలో ప్రసారమైన 140వ మన్ కీ బాత్ కార్యక్రమంలో డ్రగ్స్ వ్యసనాన్ని జయించి జీవితానికి కొత్త దిశను తెచ్చుకున్న ఢిల్లీకి చెందిన ఓ యువకుడితో ప్రధానమంత్రి ఫోన్‌లో మాట్లాడారు. డ్రగ్స్ వల్ల హాని తప్ప ప్రయోజనం లేదని, యువత వాటికి దూరంగా ఉండాలని ఆ యువకుడు సందేశమిచ్చాడు. యువతరం మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండడం కుటుంబానికి, దేశానికి చాలా ముఖ్యమని ప్రధాని పిలుపునిచ్చారు.

బైట్ - పీఎం నషాముక్త్ భారత్ అభియాన్

బైట్ - యువకుడి బైట్

ఎంకెబి కర్మయోగి

ప్రభుత్వ ఉద్యోగులు నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవడం అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి దోహదపడుతుందని ప్రధానమంత్రి అన్నారు. 140వ మన్ కీ బాత్ కార్యక్రమంలో ‘ఐగాట్ కర్మయోగి’ డిజిటల్ వేదిక గురించి ప్రస్తావించారు. 17 భారతీయ భాషల్లో 7 వేలకు పైగా కోర్సులు అందుబాటులో ఉన్న ఈ వేదిక ద్వారా లక్షలాది మంది ఉద్యోగులు శిక్షణ పొందుతున్నారని తెలిపారు. ‘నాగరిక్ దేవో భవ’ అనే సూత్రంతో ప్రజలకు మెరుగైన సేవలందించడమే మిషన్ కర్మయోగి లక్ష్యమని చెప్పారు.

ఎంకెబి - కర్మయోగి

ఎంకెబి సంచార్ సాథీ

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి పొందడంతో పాటు సైబర్ మోసాలను అరికట్టడంలో ‘సంచార్ సాథీ’ డిజిటల్ వేదిక కీలకంగా ఉపయోగపడుతోందని మోదీ అన్నారు. దీని ద్వారా దేశ

వ్యాప్తంగా 14 లక్షలకు పైగా పోయిన ఫోన్లు తిరిగి యజమానులకు చేరాయని వెల్లడించారు. 23 భాషల్లో అందుబాటులో ఉన్న సంచార్ సాథీ యాప్ గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని, డిజిటల్ భద్రతకు తోడ్పడాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు.

బైట్ - సంచార్ సాథీ

ఎంకెబి మ్యూజియంలు

దేశంలోని మ్యూజియాలు అంతర్జాతీయ గుర్తింపు పొందడం సంతోషకరమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. పాట్నాలోని బీహార్ మ్యూజియం ప్రపంచంలోని 100 ఉత్తమ మ్యూజియాల జాబితాలో తొమ్మిదో స్థానంలో నిలిచిందని, ఆసియాలో మొదటి స్థానాన్ని సాధించిందని తెలిపారు. గుజరాత్‌లోని వడ్‌నగర్‌లో ఉన్న 'అనంత అనాది వడ్‌నగర్ ఆర్కియలాజికల్ ఎక్స్ పరిమెంటల్ మ్యూజియం'కు బెర్లిన్‌లో ప్రతిష్ఠాత్మక 'రెడ్ డాట్: బెస్ట్ ఆఫ్ ది బెస్ట్ అవార్డు' లభించిందని చెప్పారు.

ఎంకెబి - మ్యూజియంలు

ఎంకెబి ఫిట్ ఇండియా

ఫిట్‌నెస్‌తో పాటు క్రీడారంగంలోనూ భారతదేశం కొత్త విజయాలు సాధిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఫిట్ ఇండియా 'సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమం 100 వారాలు పూర్తి చేసుకుందని తెలిపారు. 2024 డిసెంబర్‌లో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో 30 వేలకు పైగా ప్రాంతాల్లో దాదాపు 37 లక్షల మంది పాల్గొన్నారని వెల్లడించారు. డిసెంబర్ 11 నుంచి 22 వరకు తెలంగాణలోని ఆరు నగరాల్లో ఎనిమిదో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ జరగనున్నాయని పేర్కొన్నారు.

బైట్ - ఎంకెబి - ఫిట్ ఇండియా

NSD

DAY RAJNATH PRAISES NDA CADETS

నేటి ఆధునిక యుద్ధతంత్రం కేవలం భూమి, జలం, ఆకాశాలకే పరిమితం కాకుండా సైబర్ స్పేస్, అంతరిక్షం, కృత్రిమ మేధ రంగాలకు విస్తరిస్తోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా భారత్ మానవ శక్తి నుంచి యంత్ర శక్తి వైపు మారాల్సిన

అవసరం ఉందని చెప్పారు. పుణెలోని ఖడక్‌వాస్లాలో గల నేషనల్ డిఫెన్స్ అకాడమీ 151వ కోర్సు పాసింగ్ అవుట్ పరేడ్‌కు రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, గౌరవ వందనం స్వీకరించారు. ఈ పరేడ్ ద్వారా మొత్తం 369 మంది కేడెట్లు సాయుధ దళాలలో చేరారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ... యూనిఫాం ధరించడం గొప్ప బాధ్యతతో కూడుకున్నదని, దేశం కోసం ప్రాణాలర్పించిన వీరుల వారసత్వాన్ని, సంప్రదాయాన్ని కేడెట్లు ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఇకపై కేడెట్లు తమ చర్యలకు బాధ్యత వహించే అధికారులని, కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి, కుటుంబాలకు దూరంగా ఉండటానికి మానసికంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. కేడెట్ల కుటుంబ సభ్యులు చేస్తున్న త్యాగాలను కూడా ఆయన కొనియాడారు. మిత్ర దేశాలతో భారత్ సంబంధాలను, ఆయా దేశాల కేడెట్లకు అందిస్తున్న సైనిక శిక్షణను కూడా ఆయన ప్రస్తావించారు.

NSD

MANDAVIYA - FIT INDIA

ఆరోగ్యకరమైన, దృఢమైన భారత్ లక్ష్యాన్ని సాధించడంలో పౌరులు, యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ చెప్పారు. పుణెలోని పింప్రి-చించ్‌వాడ్‌లో గల మోషి వద్ద నిర్వహించిన 'ఫిట్ ఇండియా సండే ఆన్ సైకిల్' 100వ ఎడిషన్‌లో మాట్లాడుతూ ఆయన... దేశ వ్యాప్తంగా 250 ప్రాంతాలలో ప్రారంభమైన ఈ సైక్లింగ్ కార్యక్రమం తక్కువ కాలంలోనే 40 వేల ప్రాంతాలకు విస్తరించిందని తెలిపారు. ప్రజారోగ్యాన్ని ప్రోత్సహించడంతో పాటు కాలుష్య నియంత్రణపై అవగాహన కల్పిస్తోందని చెప్పారు. పౌరులు ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు శారీరక వ్యాయామానికి కేటాయించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర మంత్రి ఐదు కిలోమీటర్ల సైక్లింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. "ఒలింపిక్స్ కు సిద్ధమైన భారత్" అనే ఇతివృత్తంతో ఈ ఎడిషన్‌ను నిర్వహించారు. క్రమం తప్పని వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలి, కాలుష్య నియంత్రణపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.

NSD

JHARKHAND - ACCIDENT

జార్ఖండ్ రాష్ట్రంలోని రామ్‌గఢ్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 13 మంది మృతి చెందారు. రాంచీ-పట్నా జాతీయ రహదారిపై పైంకి గ్రామం సమీపంలో ఈ దుర్ఘటన జరిగింది. మృతులందరూ బిహార్‌లోని నలంద జిల్లాకు చెందిన వారుగా గుర్తించారు.

జార్ఖండ్ రాష్ట్రంలోని రామ్‌గఢ్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా పోస్ట్ ద్వారా మృతుల కుటుంబాలకు రాష్ట్రపతి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు.

ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి పట్ల ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

NSD

IND vs NZ - DAY 3 END

భారత్‌తో జరుగుతున్న రెండో క్రికెట్ టెస్ట్ మ్యాచ్ మూడో రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ తన రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 133 పరుగులు చేసి, 243 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. క్రైస్ట్‌చర్చ్‌లో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఓపెనర్ డెవాన్ కాన్వే 51 పరుగులు చేయగా, భారత బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా రెండు వికెట్లు తీశారు.
ఆట ముగిసే సమయానికి రచిన్ రవీంద్ర 46 పరుగులతో, డారిల్ మిచెల్ 5 పరుగులతో క్రీజులో ఉన్నారు. అంతకుముందు, మూడో రోజు రెండో సెషన్‌లో భారత్ తన తొలి ఇన్నింగ్స్‌లో 246 పరుగులకు ఆలౌట్ అయింది. భారత జట్టు పోరాటంలో ధ్రువ్ జురెల్ 88 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచారు.

NSD

BISHAL::LAXMI DP-I 29.11.2026
DAY RAJNATH PRAISES NDA CADETS

Defence Minister Rajnath Singh today said that modern warfare is no

longer confined to land, water and air, but is increasingly being fought through cyber space, outer space and Artificial Intelligence. He stressed the need for India to adapt to changing times and shift from human power to machine power.

He was speaking as the chief guest at the Passing Out Parade of the 151st Course of the National Defence Academy (NDA), held at the Khetrapal Parade Ground in Khadakwasla, Pune. The Defence Minister reviewed the parade and took the salute. A total of 369 cadets joined the Armed Forces. Cadet Sartakraj Sagar Patil commanded the parade.

Mr Singh said that wearing the uniform brings great responsibility. The cadets are carrying forward the legacy and tradition of those who sacrificed their lives for the nation. He said that they are now officers responsible for their actions and must be mentally prepared to take tough decisions and live away from their families. He also acknowledged the immense sacrifices made by their families. He mentioned India's relations with friendly foreign countries and the military training imparted to their cadets.

The President's Gold Medal was awarded to Ankit Kumar Singh, the Silver Medal to Sartakraj Sagar Patil and the Bronze Medal to Rishi Bhalhara. The Chief of Staff Banner was awarded to Charlie Squadron for its outstanding performance.

Meanwhile, the Convocation Ceremony of the 150th Course was held yesterday at Habibullah Hall. Vice Chancellor of the Defence Institute of Advanced Technology (DIAT), Pune, Dr Narayanan Murthy was the chief guest.

A total of 369 cadets received degrees from Jawaharlal Nehru University. These included 77 cadets in Science, 95 in Computer Science and 58 in Arts. Degrees were also awarded to 18 cadets from friendly foreign countries. Additionally, 134 B.Tech cadets from the Navy and Air Force received certificates for completing the three-year course.

<>Madhav Jaybhaye/Pune/MAIL/1002 HRS.

SHUKLA::AARTI DP-I 29.11.26

MANDAVIYA - FIT INDIA

Union Minister for Youth Affairs and Sports Dr. Mansukh Mandaviya has said that citizens and youth have a crucial role to play in achieving the goal of a fit and healthy India. He was speaking at the 100th edition of the 'Fit India Sunday on Cycle' initiative held at Moshi in Pimpri-Chinchwad, Pune.

Dr Mandaviya said that the cycling initiative, which started at 250 locations across the country, has now expanded to 40,000 locations in a short span. The initiative is promoting public health and creating awareness about pollution control. Referring to Prime Minister Narendra Modi's message, 'Fitness Dose for a Developed India - Half an Hour Daily', he urged citizens to devote at least 30 minutes every day to physical exercise.

The Union Minister participated in a five-kilometre cycling event, while around 50,000 cyclists took part in the 25-kilometre event. With the support of MY Bharat, young people participated in cycling activities across every district of the country. Besides, 100 Indian Olympic athletes participated in the initiative at 100 prominent locations across the country.

'India Ready for Olympics' was the central theme of this edition. The initiative aims to promote regular exercise, a healthy lifestyle, freedom from addiction and awareness about pollution control.

MADHAV JAYBHAYE, PUNE, MAIL, 0942

SHUKLA DP-I 29.11.2026

JHARKHAND - ACCIDENT

In Jharkhand, thirteen people were killed after their speeding car rammed into another vehicle in Ramgarh district today. The accident occurred near Painki village on Ranchi-Patna Highway. All the deceased were residents of Bihar's Nalanda district.

BISHAL DP-I 29.11.2026

PREZ -RAMGARH ACCIDENT

President Droupadi Murmu has expressed grief over the loss of lives in a road accident in Jharkhand's Ramgarh district. In a social media post, the President extended her heartfelt condolences to the bereaved families and wished a speedy recovery to those injured in the accident.

RAJNEESH/ANUPAM/ 1118 HRS

Prime Minister Narendra Modi has expressed grief on the loss of live due to a tragic mishap in the Ramgarh district of Jharkhand. In a social media post, Mr Modi expressed condolences to the bereaved families in this hour of grief. He hoped that the injured will recover at the earliest. The Prime Minister announced that an ex-gratia of two lakh rupees from Prime Minister's National Relief Fund will be given to the next of kin of each of those who lost their lives. He said, the injured will be given 50 thousand rupees. At least thirteen people were killed after their speeding SUV rammed into another vehicle in Jharkhand’s Ramgarh district today.

ANUPAM/0930

BISHAL DP-II 29.11.2026

IND vs NZ - DAY 3 END

In Cricket, Host New Zealand extended their lead to 243 runs as they reached 133 for three in their second innings at stumps on day three of the second Test against India in Christchurch today. Opener Devon Conway made a 97-ball 51 while Indian pace spearhead Jasprit Bumrah took two wickets. Rachin Ravindra was batting on 46 runs with Daryl Mitchell on 5 when play ended. Earlier in the day, India were all out for 246 in the second session. Dhruv Jurel led India's fightback on day three with a gritty 88 off 170 balls.

<><><>RR/NET/1145